**1981 సంక్రాంతి కథల పోటీలో రు. 116/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ**

# నారాయణ వాళ్ళ ఆఫీసు ఓ మోస్తరు గుట్టలాంటి దానిమీద వుంది.

నల్లటి రిబ్బను ముక్కను ఒకకొస చేతిలో పట్టుకుని రెండో కొస నేలమీదకి జారవిడిచినట్లు ఎత్తుగా ఉంటుంది ఆ రోడు.

ఆ రోడ్డు మొదట్లోనే సైకిలు దిగి, దాన్ని నడిపిస్తూ, తను నడుస్తున్నాడు నారాయణ. అప్పటికే పదిన్నర అయిపోయింది. అరగంట లేటు!

ఆఫీసు గేటు ఇంకా వంద గజాలుందనగానే—

గేటు దగ్గర గుంపులు గుంపులుగా నిలబడ్డ జనం కనబడ్డారు.

యూనియన్ వాళ్ళ గేట్ మీటింగా? డిమాన్‌స్ట్రేషనా? లైటెనింగ్ స్ట్రయికా?

లేక .. లేక ...

హఠాత్తుగా నారాయణ వంట్లో రకం సంతోషం వల వడివడిగా ప్రవహించింది.

లేక ఏ దేశ నాయకుడన్నా అవతారం చాలించి చెప్పరాని లోకాలకు వెళ్ళిపోయాడా? భగవంతుడి దయవల్ల అదే అయితే .. ఒక రోజు శెలవ! ఇంటికెళ్ళి, సావిత్రిని తీసుకుని, "శంకరాభరణం" కెళ్ళొచ్చు.

సందేహం లేదు! ఎవడో పోయి ఉండాలి. అవును! కొంతమంది సైకిళ్ళెక్కి వెళ్ళిపోతున్నారు. కానీ వీళ్ళ మొహాల్లో సంరంభం, ఉత్సాహం కనబడటంలేదే!

మరి ...

సైకిళ్ళెక్కినవాళ్ళు ఆ వల్లపు రోడ్డులో పెడల్సు తొక్కకుండానే చక్రాలు దొర్లిపోతుంటే - అప్రయత్నంగానే రోజు రోజుకీ మృత్యువుని సమీపించే మనుషుల్లా వెళ్ళిపోతున్నారు తనని చూడగానే సైకిలు బ్రేకువేసి, దిగాడు రాజరత్నం.

"చలపతి పోయాడు తెలుసా?" అన్నాడు.

కొయ్యబారిపోయాడు నారాయణ! నోట మాట రాకుండా చూస్తూ వుండిపోయాడు.

చలపతి పోయాడా? చనిపోయాడా?

ఉహుఁ! అలా జరగడానికి వీల్లేదు. అలా జరిగితే తనూ చచ్చిపోతాడు. దారుణంగా కుక్కచావు చస్తాడు.

"రాత్రి! నిద్రలోనే పోయాట్ట! హార్ట్ ఎటాక్!" అన్నాడు రాజరత్నం.

చలపతి తనకి మూడువేలు బాకీ! అది తీర్చకుండానే చచ్చిపోయాడు చలపతి శరీరంలోని హంస లేచిపోతూ తన జేబులోని చిలకల్ని కూడా ఎగరేసుకుపోయింది.

ఒకటీ రెండూ రూపాయలు కాదు, మూడువేలు!

నారాయణకి మూడు నేల డిగ్రీల జ్వరం వచ్చినట్లయింది. సైకిల్ అలానే వదలేసి, ఫుట్‌పాత్ మీద కూర్చుండిపోవాలనిపించింది. గుండెలు బాదుకుంటూ రోడ్డుమీద పడి దొర్లాలనిపించింది.

"పురానాపూల్ శ్మశానానికి తీసుకెళ్తారుట! వస్తావా?" అన్నాడు రాజరత్నం.

"నువ్వు పద! నేను అటెండెన్సులో సంతకం పెట్టి వస్తాను," అన్నాడు.

ఆఫీసు గేటు పక్కనే టీ బండీ వుంది. దాని ముందు ఆగి, పల్చగా బలహీనంగా, గుమాస్తా బతుకులా వున్న టీనీళ్ళు తాగాడు.

ఇదిగో! ఈ బండీ దగ్గరే వరసగా రెండు రోజుల పాటు పొద్దునా, మధ్యాహ్నం నిలబెట్టి, తనని పూతరగొట్టి, రోజుకి రెండుచొప్పున వెరసి నాలుగు టీలు కొట్టించి, తనచేత ఆఫీసు తాలూకు కోఆపరేటివ్ సొసైటీ లోన్‌కి అప్లయ్ చేయించి, ఆ మూడువేలూ తను తీసేసుకున్నాడు చలపతి.

ఆ రోజు గుర్తొచ్చింది.

తనూ చలపతీ బండీ దగ్గర నిలబడ్డారు. కొందరు చెట్లకింద నిలబడి టీ తాగుతున్నారు. అది ఆఫీసుల్లో టీ తాగే సమయం బండీలో స్టవ్ మీద కాలకూట విషంలా మరుగుతోంది డికాక్షన్.

టీ తాగాక, తనే డబ్బులిచ్చేశాడు చలపతి తర్వాత సిగరెట్ అంటించి, గుప్పున పొగ వదిలి "నీ సొసైటీ లోను యింకా ఎంత బాలెన్సుంది?" అన్నాడు.

"ఐదొందలు" అన్నాడు నారాయణ. మామూలుగానే అని గతుక్కుమన్నాడు. తన లోన్ ఎంత బాలెన్సుంటే ఇతనికెందుకు?

"నీ లోన్ ఎంత బాలెన్సుంది?"

"నువ్వు ఫెస్టివల్ అడ్వాన్సు తీసేసు



పుట్టింది 1945లో. జన్మస్థలం ఒంగోలు. కానీ పెరిగింది కర్నూలు, హైదరాబాద్ లలో. రచయితగా పుట్టింది అయిదేళ్ళ క్రితం. హైదరాబాద్ ఇ. ఎస్. ఐ. కార్పొరేషన్ రీజినల్ ఆఫీసులో ఉద్యోగం.

నాలుగేళ్ళ క్రితం "తులసీదళం" అనే నవల ఆంధ్రప్రభలో సీరియల్‌గా వచ్చింది. "ప్రేమతరంగం" అనే ఇంకో నవల డైరెక్టుగా ప్రింటయింది. గతంలో ఆంధ్రపత్రిక, విజయ, ఆంధ్రభూమి కథల పోటీల్లో బహుమతులు వచ్చాయి. తరచుగా రేడియోకి రాస్తుంటాను. అప్పుడప్పుడు కార్టూన్లు వెయ్యడం, తరచుగా సినిమాలు చూడడం, నిర్విరామంగా చదవడం, హాబీలు. ఫిక్షన్ కంటే Facts చదవడం ఇష్టం.


కథలు రాసుకోమని ప్రోత్సహించే శ్రీమతి. కథలు "రాయొద్దు చెప్పు!" అని మారాం చేసే పుత్రికా రత్నం చి॥ అపర్ణా. నా రచనా వ్యాసంగం (?) మరీ తక్కువా, మరీ ఎక్కువా కాకుండా బాలెన్సు చేస్తుంటారు.

బహుమతి ఇచ్చిన ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానికి కృతజ్ఞతలు.

—మైనంపాటి భాస్కర్

# తిలోదకాలు

మైనంపాటి భాస్కర్





కున్నావా!" ఇత్యాది ప్రశ్నలకి తాత్పర్యం "గుమాస్తా ని పేరుతో లోన్ తీసుకుని నాకివ్వు" అని తెలుసు నారాయణకి.

అతనిగుండె దడదడ లాడింది.

తను అసలే మొహమాటస్తుడు.

ఎవరన్నా అప్పడిగితే, లేదని చెప్పే చాకచక్యంలేదు తనకి. కుడితిలో పడ్డ ఎలుకలా గిజగిజ తన్నుకుంటాడు ఇవ్వలేనని చెప్పడానికి. ఎవరన్నా బతిమాలినా, మొహమాటపెట్టినా. తను బింకంగా, నిగ్రహంగా ఉండలేడు. లొంగిపోతాడు- తర్వాత తను ఊబిలో దిగిపోయినాసరే!

"నారాయణా, మా సిస్టర్ మారేజ్ కుదిరిందోయ్! వచ్చే నెల పదహారో తారీఖు కొకినాడ్లో! నా పేరు రెండువేలు. మా అన్నలిద్దరూ చెరో రెండువేలు వేస్తున్నారు."

## నెలకు రు. 1,000/-లు సంపాదించండి

ఫోటోగ్రఫీ టీచర్ రు. 10/-: ఎలక్ట్రిక్ గైడు రు. 10/-: టైలరింగ్ & కటింగ్ రు. 10/: వైవాహిక జీవితం 100 చిత్రాలతో రు. 10/-: మెడికల్ సెక్స్‌గైడ్ 88 చిత్రాలతో రు.10/-: డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్ రు. 10/-: 300 కాటేజ్ ఇండస్ట్రీస్ గైడ్ రు. 20/-: ట్రాన్సిస్టరు రేడియో గైడ్ రు. 10/-: పోస్టేజి 1/80 ఒక్కొక్కదానికి అడ్వాన్సుగా.

**GUPTA BOOK CENTRE (A J)**
**Tamoli Para Road, Aligarh.**

---

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావ్స్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

---

అపురూపమైన అంబడిపూడి పుస్తకాలు
మీ జీవితాన్ని ఆనందమయం చేసుకోండి
శక్తి సాధించండి.

| | |
|---|---|
| సినిమాలో నటించడ మెలా? | రు. 5-00 |
| [డ్రామా, రేడియో, టెలివిజన్ నటించడ మెలా?] | |
| హిప్నోటిజం(అద్భుతశక్తులసాధన) | రు. 4-00 |
| సంకల్ప బలం(మానసికశక్తులసాధన) | రు 5-00 |
| మీరూ—మీ శక్తి | రు. 10-00 |
| ఆనది కోరేదేమిటి | రు. 4-00 |
| స్త్రీల నాకర్షించడ మెలా? | రు. 3.00 |
| గర్భమూ-గర్భనిరోధం (40 చిత్రాలతో) | రు. 5.00 |
| ఉద్రిక్తస్థానాలు-తృప్తికి మార్గాలు | రు. 5-00 |
| వాత్స్యాయన కామశాస్త్రం | రు. 5-00 |
| వ్యాపారాభివృద్ధికి ఏమిచేయాలి | రు. 10-00 |
| హిందీ, అరవం, ఇంగ్లీషు సెట్లు | రు. 15-00 |
| మరాఠీ సెట్టు (10 పుస్తకాలు) | రు. 30-00 |

డబ్బు ముందుగా పంపితే రిజిష్టర్డు పోస్టులో పంపుతాము. V. P. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు, విజయవాడ-3.

ESWAR


"అలాగా!" అన్నాడు నారాయణ. నోరు తడారి పోతుంటే.

"నాకు రావాల్సిన డబ్బు నెలాఖర్లోగానీ రాదు. ఈ లోపల నువ్వు సొసైటీ లోన్ తీసుకుని నాకిచ్చావంటే. నా డబ్బులు రాగానే నీ అప్పు తీర్చేస్తా."

"ఇప్పుడున్న లోన్ తీరిపోయిన తర్వాత ఇంక అప్పులు చెయ్యగలనుకోలేదు చలపతీ! కట్టింగ్స్ ఎక్కువై పోయాయి. చాలా ఇబ్బందుల్లో వున్నాను."

"దాన్దేవుంది? నేను డబ్బులివ్వగానే మొత్తం కట్టేసెయ్."

"అయినా యింకా అయిదొందలు బాలెన్సుందిగా! కొత్త లోన్ ఎలా యిస్తారు."

"అయిదొందలు నేను సర్దుతాను. నేను నీకు అప్పుతీర్చేటప్పుడు అయిదొందలూ పట్టుకోకుండా మొత్తం మూడు వేలూ యిచ్చేస్తాను. నా అయిదొందలూ నెమ్మది మీద తీర్చు."

నారాయణ అదన్నాడు, ఇదన్నాడు ఆలోచించుకోవడానికి టైమివ్వమన్నాడు మర్నాడుకూడా వెంటపడి చివరికి ఒప్పించాడు చలపతి. మూడు వేలు లోన్‌కి అప్లయ్‌చేసి, అది రాగానే చలపతికిచ్చాడు నారాయణ.

"నెలాఖర్లో తీర్చేస్తాను గురూ!" అన్నాడు చలపతి.

ఒకే ఆఫీసువాళ్ళు కాబట్టీ, కొద్దిరోజుల కోసం సర్దుబాటు కాబట్టీ, రాతకోతలేం జరగలేదు.

ఇప్పుడు చలపతిహఠాత్తుగాపోయాడు.

ఎవర్నడుగుతాడు తను? అసలు తను చెప్పినా ఎవరు నమ్ముతారు? మనిషి లేడు కాబట్టి దొంగ అప్పులు చూపించి డబ్బులు లాగుదామని చూస్తున్నాడనుకుంటారు. తన డబ్బు తనకి రాకపోగా, అందరి దృష్టిలో చులకనై పోతాడు తను.

"పది రూపాయలివ్వు గురూ!"

చలపతి కుటుంబాని కివ్వడంకోసం కేశవరావు అందరిదగ్గరా పడేసి రూపాయలు కలెక్ట్ చేస్తున్నాడు.

"పోయిన మూడువేలూ కాకుండా ఇదో అదనమా?" అని మనసులోనే సణుక్కుంటూ పది రూపాయలు ఇచ్చాడు నారాయణ. మొత్తం వెయ్యిరూపాయలు వసూలయిందిట. బెనెవెలంట్ ఫండువాళ్ళు వెయ్యిరూపాయలకి చెక్కు ఇచ్చారుట ఆఫీసు తరఫున కంపాషనేట్ ఫండ్ నుంచి వెయ్యి ఇచ్చారుట.


మొత్తం మూడువేలు!

# రసగుళిక

## మేరీ మేరేజ్ కేక్

ఐర్లండ్‌లో ఓ చిన్నారికి ఎలాగైనాసరే తాను ఏదో ఒక విషయంలో ప్రపంచ రికార్డును అధిగమించాలనే కోరిక కలిగింది. అంతే. ఆ అమ్మాయికి వెంటనే ఏదో ఆలోచన వచ్చింది. ప్రపంచంలో ఎవ్వరూ, ఎప్పుడూ చేయనంత పెద్ద కేకును తన పెళ్ళికి తయారు చేయించాలని నిర్ణయించుకుంది.

ఆమె పెళ్ళి నిశ్చయమైంది. పెళ్ళిరోజు ఆమె ఇచ్చిన ఆర్డరు ప్రకారమే ఐర్లండ్



లోని కేకుల కంపెనీవారు రెండు పెద్ద లారీలలో ఆ కేకును ఆమె ఇంటికి అతి కష్టంమీద పంపించారు. రెండు లారీలపై వచ్చిన ఆ పెద్ద కేకును విరిగిపోకుండా ఎభై మంది కూలీలు అతి జాగ్రతగా దించారు. కల్యాణవేదిక ఉన్నచోటుకు తీసుకువెళ్ళాలంటే తలుపు పగులగొట్టాలి. ఆ కేకుకు 23 పొరలున్నాయి. అందుచేత ఆ అమ్మాయి పెళ్ళికాగానే తన భర్తతో సహా కేకును ఉంచిన ఆరుబయటి ప్రదేశానికి వచ్చింది. 22 అడుగుల ఎత్తుగల్ల ఆ కేకును ఆ అమ్మాయి పెద్ద నిచ్చెన మీదగా ఎక్కి బంధుమిత్రుల సమక్షంలో ఆ కేక్‌ను కోసి, విజయ గర్వంతో నవ్వింగట. ఇంతకూ ఆ మహాకేకును కొనిపించిన ఆ సుందరిపేరు 'మేరీ'.

—డాక్టర్ మల్లిప్రియ 'నాగరాజు'

---

సరిగ్గా చలపతి తనకివ్వాల్సిన మొత్తం! వెళ్ళి అందరి ముందూ చేతులు జోడించి నిలబడి, "చలపతి నాకు మూడు వేలు బాకీ! దయుంచి ఇప్పుడు పోగయిన మూడువేలూనాకిచ్చెయ్యండి చచ్చిపోయిన చలపతి ఎలాగూపోయాడు బతికి వున్న

నేను చచ్చిపోకుండా చూడండి." అనాలని పించింది. కానీ అనలేదు.

సైకిళ్ళమీద జట్లు జట్లుగా చలపతి యింటివైపు పోతున్నారు ఆఫీసుజనం, తను ఏ జట్టులో చేరకుండా ఆలోచించుకుంటూ సెపరేట్‌గా వెళ్ళాడు నారాయణ.

పట్టశక్యం కాకుండా ఏడుస్తోంది చలపతి భార్య. తన మూడువేలసంగతి చలపతి ఆమెకి చెప్పివుంటాడేమో! అడిగితే? ఇప్పుడెలా అడుగుతాడు?

ఇంకో నెలపోయాక, ఆమె దుఃఖం కాస్త పాతబడ్డాక, "ఏమమ్మా! చలపతి నాకు మూడువేలు బాకీ! ఆ సంగతి నీతో యేమన్నా చెప్పాడా?" అని అడిగితే "ఏమోనండీ! నాకేం చెప్పలేదు." అని ఆమె ఒక్క ముక్కలో తేల్చేస్తే....

మూడువేలు!

మూడు జన్మలెత్తినా ఇంక ఈ అప్పులోంచి తేరుకోలేడు తను. వడ్డీతోపాటు మూడేళ్ళపాటు దాదాపు నెలకి వంద చొప్పున కట్టాలి. ఆ వందా కట్టాలంటే కిందా మీదా పడాలి. ఈ వందా తన జీతంలోనుంచే కట్ అవుతుంది గానీ జీతంలోనుంచి కటే. మిగిలిన దానితో జీవితం గడుపుకునేంత పెద్ద ఉద్యోగం కాదు తనది. ఇంకెక్కడినుంచి అన్నా తెచ్చుకుని ఈలోటు భర్తీ చేసుకోవాలి. ఇంకో గుంటతవ్వి ఈ గుంట పూడ్చాలి. తన జీవితమార్గం అంతా అనంతంగా గుంటలూ, గోతులూ, గతుకులతో.

నారాయణని చెప్పలేనంత నిరాశ ఆవహించింది.

కేశవరావు ఆటోలోనుంచి దిగాడు అతనితోబాటు బ్రాహ్మడు ఆటోలోనుంచి వెదురు బొంగులూ, పురికొసా, కుండా దర్భలూ కిందికి దింపారు. కేశవరావే పూనుకుని తంతు జరిపిస్తున్నాడు. చలపతి కొడుకులిద్దరూ పదేళ్ళలోపు వాళ్ళే. చలపతి వాళ్ళ అన్నయ్య కాకినాడనుంచి వచ్చేసరికి బాగా పొద్దెక్కి మూడయిపోయింది.

గొలుమని ఏడుపులమధ్య అంతిమయాత్ర మొదలయింది.

రుద్రభూమిలో మండపంలా ఉన్న ఒకచోట స్తంభానికి ఆనుకుని నిస్తేజంగా చూస్తున్నాడు నారాయణ.

చితి అంటించారు. మంటలు రాజుకున్నాయి.

తన మూడు వేలూ చలపతితోబాటు మంటల్లో కలిసిపోతున్నాయి. మిగిలేది ముద్దిగ!

పదో రోజున బంధువులందరూ చలపతికి తిలోదకాలు వదుల్తారు.

తను తన డబ్బుకి తిలోదకాలు వదులుకుంటాడు.


సచిత్ర మాసపత్రిక
సత్సాహిత్యానికి ఉత్తమ వేదిక!

నూతన సంవత్సర కానుకగా, సంక్రాంతి శోభతో
అందిస్తున్న ఉత్తమ సాహితీ ప్రవాహం-
శ్రీమతి కోడూరి (అరికెపూడి) కౌసల్యాదేవి
సీరియల్ నవల
సౌభాగ్యలత
మార్చి సంచికలో ప్రారంభం!

మీ మనసు సంగతి వివరించే..
శ్రీమతి జయా నాగరాజ్ గారి శీర్షికతోబాటు,
అనంతమైన విజ్ఞానాన్ని 'చేతవెన్నముద్ద' చేసిన
శ్రీ వాకాటి గారి శీర్షిక కాక,
'కొత్తపుస్తకంతో కొంతసేపు'
ఇంకా...
సాహితీమాలలో గుచ్చడానికి ఎన్నో వెన్నెల కథాపుష్పాలు!
దేశంలో అత్యధికంగా చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక...

## గాథావళి :

# ఆదిభట్లువారి గిరికథ

సహజ సంగీత సాహిత్య సార్వభౌములూ, హరికథా పితామహులూ అయిన శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు ఆటలో, పాటలో, మాటలో మేటిగా



పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞావంతులు. ఒకసారి ఆదిభట్లవారు చేబ్రోలులో హరికథ చెప్పటానికి ఉద్యమిస్తూ "ఈనాటి హరికథ రుక్మిణీ కళ్యాణం" అని అంటూ వుండగా సభలోంచి ఎవరో కొంటెగా "హరికథా గిరికథా" అని అరిచారట. అది విన్న నారాయణదాసుగారు "మీకు హరికథ కావాలా, గిరికథ కావాలా ఏది చెప్పమన్నా చెప్తాను" అని పలికారట. సభ్యుల్లో కొంతమందికి 'గిరి కథ' చెప్పటమేమిటె అన్న అనుమానం వచ్చింది. నారాయణ దాసుగార్ని పరీక్షిద్దాం అనే తలంపుతో కొందరు 'గిరికథ'నే చెప్పమని అడిగారు.

నారాయణదాసుగారు తొణక్కుండా, బెణక్కుండా 'గిరి కథ'నే ప్రారంభించారు. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తే ఘట్టాన్ని ఆశు కవితలతో, గేయాలతో రమణీయంగా అందరూ ఆశ్చర్యపోయేలా "గోవర్థనోద్ధారము" అనే గిరి కథని చెప్పారట. అంతట స్థితప్రజ్ఞులు నారాయణదాసుగారు.

—ద్వా. నా. శాస్త్రి

అంతా పూర్తయిపోయాక అక్కడే వున్న పంపులకింద స్నానాలు మొదలెట్టారు అందరూ.

నారాయణ తలంతా తడుపుకుని స్నానం చేసి డ్రాయరుతో నిలబడి ప్యాంటూ, షర్టూ పిండి గాలికి అడ్డంగా పట్టుకున్నాడు. అంతలో తల ఊడిపొయ్యేట్లు కర్చీఫ్‌తో విసురుగా తుడుచుకుంటూ, పక్కనేవచ్చి నిలబడ్డాడు ఆదిశేషు. అతను కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెజెరరు.

"ఏ రోజు ఏమవుతుందో చెప్పేటట్లు లేదు ప్రపంచం!" అన్నాడు.

మాట్లాడకుండా తలూపాడు నారాయణ.

"చెప్పడం మర్చిపోయాను! తను రాత్రికే పోతానని తెలిసినట్లు చలపతి లీవులో వున్నవాడుకూడా హడావిడిగ నిన్న లంచ్ అవర్‌లోవచ్చి నీ పేరుతో వున్న లోన్ తీర్చేశాడు. అతనికి రావాల్సిన డబ్బు వచ్చేసిందిట."

ఉన్నటుండి ప్రాణం లేచివచ్చింది నారాయణకి.

"ఏమిటీ?" అన్నాడు తన చెవుల్ని తనే నమ్మలేనట్లు.

"నిన్న మూడు వేలూ వడ్డీతో సహా కట్టేశాడు చలపతి. లేకపోతే నీ పని ఇరుకునపడి వుండేది. మనిషి లేకపోయిన తర్వాత ఇంకెవర్ని అడుగుతావ్? అవునా? కాదా?"

మనసులోనే రెండు చేతులూ ఎత్తి దేముడికి దణ్ణం పెట్టుకున్నాడు నారాయణ- బతికించావ్ దేముడా! బతికించావ్!

అప్పుడు హఠాత్తుగా అనిపించింది!

చలపతి పోయాడు.

తన స్నేహితుడూ, తన కొలీగూ తనకు అత్యంత సన్నిహితుడూ అయిన చలపతి పెళ్ళాం, పిల్లల్నీ, తననీ ఈ లోకాన్నీ వదిలిపెట్టి వెళ్ళిపోయాడు.

అయ్యో! చలపతీ! చలపతీ!

చలపతి మంచితనం గుర్తొచ్చింది. ఉద్యోగంలోచేరిన మొదటిరోజున తను బిక్కచచ్చిపోయి బెదురుగా కూర్చుని వుంటే, సీనియరైన చలపతి టీ తెప్పించి, స్నేహంగా మాట్లాడి బెదురు పోగొట్టడం. తనని పార్వతీపురానికి ట్రాన్స్‌ఫర్ చేస్తే తన తరపున యూనియన్‌లో పెద్ద గొడవ చేసి, ట్రాన్స్‌ఫర్ తప్పించడం. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో ఎవర్నో పట్టుకుని తన తమ్ముడికి బ్యాంక్ వుద్యోగంకాల్ వచ్చేలా చెయ్యడం-

నారాయణకి అన్నీ అప్పుడు గుర్తొచ్చాయి.

కానీ అప్పుడూ, ఆ తర్వాతా కూడా గుర్తురానిది ఒక్కటే!

చలపతి కోసం తను మూడు వేలు లోన్ తీసుకుంటున్నప్పుడు తన పేరు మీద బాలెన్స్ వున్న ఐదొందలూ చలపతే నర్దాడనీ, ఆ డబ్బు తను చలపతి కుటుంబానికి ఇచ్చెయ్యాలనీ!

గుర్తు రాలేదా?

గుర్తువచ్చి ఉండకపోవచ్చు గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించి ఉండకపోవచ్చు. మర్చిపోయి ఉండొచ్చు. మర్చిపోవడానికి ప్రయత్నించి ఉండొచ్చు.

అవును మరి!

ఎదుటిమనిషి ఎదుట లేడు!

తను మరి మనిషయిపోయె!

అందుకే........ ....

●

